2024 (2) THCR

తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం, హైదరాబాద్

గౌరవనీయ న్యాయమూర్తి కె.సురేందర్

M.A.C.M.A.No.3115/2008

తీర్పు తేదీ: 29.04.2024

సుంకరి సమ్మక్క

వర్సెస్

B. శ్యామ్ సుందర్

తీర్పు:

మరణించిన సంజీవ రెడ్డి మరణం కారణంగా నష్టపరిహారం ఇవ్వడానికి ట్రిబ్యునల్ నిరాకరించడం వల్ల బాధితులయి అప్పీలుదారులు-దావాదారులు, ఈ అప్పీలును, వేశారు.

2. వాదనలు విన్నాను. రికార్డును పరిశీలించాను.

3. , 15-07-2002 న పి.డబ్ల్యు-2 ప్రథమ సమాచార నివేదికను వేశారు. అది తెలుగు భాషలో వ్రాయబడ్డ ఫిర్యాదు. అందులో మృతుడు మరియు మరొకరు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ప్రమాదానికి కారణమయిన హీరో హోండా మోటార్ సైకిల్ స్కూటర్ను ఢీకొట్టిందని, దాని కారణంగా, వెనుక కూర్చున్న మృతుడు కింద పడి గాయాలపాలయ్యాడు మరియు ఫలితంగా ఆసుపత్రిలో మ రణించాడని దావాదారుల కేసు. PW-2, సంజీవరెడ్డి వెనుక కూర్చున్న స్కూటర్ వెనుక మరో వాహనాన్ని నడుపుతుండగా ప్రమాదము జరిగింది. అందులో వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ట్రిబ్యునల్ సాక్ష్యాధారాలను నమోదు చేసి ఈ క్రింది విధంగా నిర్ణయించింది.

1. మొదటగా, ముద్రించిన ప్రథమ సమాచార నివేదిక లోని కాలమ్ నెం.3(a) లో నేరం జరిగిన తేదీని కొట్టి వేసి 'ఆదివారం' అని రాసారు. పోలీస్ స్టేషన్ లో అందిన సమాచారంతో, దీనిని 15-07-2002 గా మార్చారు.

2. సంజీవ రెడ్డికి చెందిన ఆసుపత్రి రికార్డు ఎక్సిబిట్ ఎక్స్-1, ప్రమాదము జరిగిన విధానాన్ని, స్కూటరు ట్రాక్టర్ ను ఢీకొనడంతో స్కూటర్ నుంచి కిందపడగా జరిగినట్లు తెలియజేస్తున్నది.

3. స్కూటర్‌పై ప్రయాణిస్తున్న మరొక వ్యక్తి, శ్రీ రంగా రెడ్డి కేసు షీట్ ప్రకారము, 14-7-2002 న అతను ద్విచక్ర వాహనంలో వెళ్తున్నప్పుడు హనుమకొండ క్రాస్-రోడ్స్ వద్ద ఒక విద్యుత్ స్తంభమును ఢీకొట్టినట్లు ఆరోపిస్తూ చూపబడింది.

ప్రధమ సమాచార నివేదికలో పేర్కొన్న పై వ్యత్యాసాలు, శ్రీ సంజీవరెడ్డి మరియు శ్రీ.రంగారెడ్డిల కేసు షీట్లలో పేర్కొన్న కారణాల వల్ల, దావా దారులు శ్రీ సంజీవరెడ్డి మరణాన్ని రుజువు చేయలేదని ట్రిబ్యునల్ నిర్ణయించి నష్టపరిహారాన్ని నిరాకరించింది.

4. ప్రధమ సమాచార నివేదికలో దిద్దుళ్ళు ఉన్నాయని, ప్రధమ సమాచార నివేదిక, సంజీవరెడ్డి కేస్ షీట్ మరియు రంగారెడ్డి కేసు షీట్ ల లో మూడు వేర్వేరు కథనాలు ఉన్నాయని బీమా కంపెనీ తరపు న్యాయవాది కోర్టుకు విన్నవించారు. ట్రిబ్యునల్ తిరస్కరణ సరైనదే. వాస్తవానికి తాము ఆరోపించినట్లుగానే ప్రమాదం జరిగిందని నిరూపించడంలో బాధితులు విఫలమయ్యారు.

5. ప్రధమ సమాచార నివేదికను పరిశీలిస్తే, పి.డబ్ల్యు-2 ఇచ్చిన తెలుగు లిఖితపూర్వక ఫిర్యాదులో ఎలాంటి దిద్దుళ్ళు లేవు. మృతుడు శ్రీ సంజీవరెడ్డి, శ్రీ రంగారెడ్డి ఒకే స్కూటర్ పై ప్రయాణిస్తున్నారని, హీరో హోండా అనే మోటారుసైకిల్ ఎదురుగా వచ్చి స్కూటర్ ను ఢీకొట్టిందని ఫిర్యాదులో స్పష్టంగా పేర్కొన్నారు. పి.డబ్ల్యు -2 మరో స్కూటర్ పై వెళ్తూ ఉన్నాడు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించడము వల్ల జాప్యం జరిగిందని ఫిర్యాదులో వివరించారు.

6. ఫిర్యాదు అందిన తరువాత పోలీసులు ప్రధమ సమాచార నివేదికను నమోదు చేశారు. ఫిర్యాదులోని వివరాలు ముద్రించిన ప్రధమ సమాచార నివేదిక నమూనాపై వ్రాయబడ్డాయి. సమాచారం అందిన తేదీని ఆదివారంగా, సమాచారం అందుకున్న తేదీని 15గా పోలీసులు దిద్దారు. పోలీసులచే ముద్రించబడిన నమూనాలో అక్రమ దిద్దుళ్ళు ఉన్నప్పటికి, పిడబ్ల్యు-2 యొక్క తెలుగులో వ్రాయబడిన మొత్తం ఫిర్యాదులో దిద్దుబాట్లు లేవు మరియు 15-07-2002 రాత్రి 8.45 గంటలకు ఫిర్యాదు అందిందని ప్రత్యేకంగా పోలీసులు రాతపూర్వకంగా సమ్మతించారు.

7. పోలీసులు చేసిన ఎంట్రీల ఆధారంగా ఫిర్యాదును నమ్మకుండా ఉండలేము. ప్రమాదం జరిగిందని, ప్రమాదానికి గురైన ద్విచక్రవాహనాలు, సంఘటనా స్థలంలో ఉన్న వ్యక్తుల వివరాలను స్పష్టంగా వివరించారు.

8. మృతుడు శ్రీ సంజీవ రెడ్డి యొక్క ఆసుపత్రి వైద్యన్యాయశాస్త్ర సంబంధిత కేసు లో ఇచ్చిన వివరాల ప్రకారం, వాహనం ఒక ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. ఈ రాత పూర్వక వివరమును వ్రాసిన వైద్యుడిని మరియు ఆ వివరాలను ఇచ్చిన వ్యక్తిని విచారించలేదు. గాయపడిన మరొక వ్యక్తి శ్రీ రంగ రెడ్డి యొక్క కేసు షీట్ కూడా అదే విధంగా ఉంది.

9. ప్రమాదం జరిగినప్పుడు సమాచారం ఇచ్చిన వ్యక్తులు, కేసు షీట్లలో రాసిన కథనము సమకూర్చిన వ్యక్తులు ఎవరు అనేది బీమా కంపెనీ రుజువు చేయనప్పుడు, కారణాలు వ్రాసిన వైద్యుడిని లేదా వ్యక్తికి చికిత్స చేసిన వైద్యుడిని విచారించకుండా, నష్టపరిహారాన్ని తిరస్కరించడానికి కేసుషీట్లలో వ్రాసిన కథనాన్ని ఆధారం చేసుకోలేము. ఈ కేసులో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడగా, ఒకరు మృతి చెందారు.

10. ఆ ఇద్దరిని రెండు వేర్వేరు ఆసుపత్రులకు తరలించిన పరిస్థితులలో, ఆ వ్యక్తులను ఆ ఆస్పత్రులకు ఎవరు తీసుకెళ్లారో, ప్రమాదం గురించి వైద్యులకు ఎవరు సమాచారం ఇచ్చారో తెలియదు. ఘటనా స్థలంలో ఉన్న వ్యక్తిని ట్రిబ్యునల్ ముందు పీడబ్ల్యూ-2గా విచారించారు. ఆలస్యానికి గల కారణాలను తెలుపుతూ మరుసటి రోజే ఆయన ఫిర్యాదు చేశారు. వాహనాల వివరాలను కూడా ఫిర్యాదులో పొందుపరిచారు. ఆసుపత్రి రికార్డులు ఎప్పుడు రాయబడ్డాయో తెలియనప్పుడు, వాటిని రాసిన వైద్యుడిని విచారించనప్పుడు, ఆసుపత్రి రికార్డుల్లో వేర్వేరు కథనాలు రాశారన్న కారణంతో ఎలాంటి దిద్దుళ్ళు లేని ప్రథమ సమాచార నివేదికగా నమోదైన ఫిర్యాదులో పేర్కొన్న కథనాన్ని విస్మరించలేము.

11. ఇదివరకే చర్చించినట్లుగా డాక్టర్లను విచారించలేదు, ప్రమాదాల చరిత్రకు సంబంధించి వ్రాత పూర్వక వివరము ఎప్పుడు చేశారో, అది ప్రమాదం జరిగిన తేదీనా లేదా ఆ తరువాతనా అనేది తెలియదు. ఆ విధముగా, ముద్రించిన ప్రథమ సమాచార నివేదిక నమూనా లోని దిద్దుళ్ళు , మృతుడు మరియు మరో వ్యక్తి కేసు షీట్లలో నమోదు చేసిన కథనాల ఆధారముగా ట్రిబ్యునల్ నష్టపరిహారాన్ని నిరాకరిస్తూ ఇచ్చిన తీర్పు సరికానందున, తదనుగుణంగా అది రద్దుచేయబడింది.

12. రామచంద్రప్ప వర్సెస్ మేనేజర్, రాయల్ సుందరం అలయన్స్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, (2011) 13 ఎస్ సి సి 236 కేసులో గౌరవ సుప్రీంకోర్టు ఏర్పరచిన చట్టాన్ని దృష్టిలో ఉంచుకుని, రోజువారీ కూలీ యొక్క నోషనల్ ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకొని ఆదాయ రుజువు లేకుండా నెలకు

రూ.4,500/- గా తీసుకున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత కేసులో మృతుడి నోషనల్ ఆదాయాన్ని నెలకు రూ.4,500/- గా పరిగణించవచ్చు.

13. **నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ వర్సెస్ ప్రణయ్ సేథీ మరియు ఇతరులు,** (2017) 16 ఎస్ సి సి 680) కేసులో సుప్రీంకోర్టు ఏర్పరచిన చట్టాన్ని దృష్టిలో ఉంచుకుని, మృతుడి ఆదాయంలో 40% అంటే నెలకు రూ.6,300/- ల (4500+1800) చొప్పున భవిష్యత్తు అవకాశాలను జోడించాలి. అప్పుడు మృతుడి మొత్తం ఆదాయం నెలకు రూ.6,300/-. మృతుడి వార్షిక ఆదాయం సంవత్సరానికి రూ.75,600/-(6,300 x 12). ఆధారపడిన వారు నలుగురు సభ్యులు కాబట్టి ఆదాయంలో 1/4 వంతు అంటే రూ.18,900/- (రూ.75,600/4) వ్యక్తిగత ఖర్చులకు మినహాయించుకోవాల్సి ఉంటుంది, ఇది సంవత్సరానికి రూ.56,700/-(75,600-18,900).

14. **సరళా వర్మ మరియు ఇతరులు వర్సెస్ ఢిల్లీ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ మరియు ఇంకొకరు,** (2009) 6 SCC 121 కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దృష్ట్యా, ప్రమాద సమయంలో మృతుడి వయస్సు 48 సంవత్సరాలు ఉన్నప్పుడు, తగిన గుణకం '13'. గుణకం '13'ని అవలంభించడము ద్వారా, అతని మొత్తం సంపాదన నష్టం రూ.7,37,100/ (56,700 x 13).

15. **అంజలి, ఇతరులు వర్సెస్ లలితా రాథోడ్ మరియు ఇతరులు,2023 (1) ALD 107 (SC)** కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సాంప్రదాయక పద్ధులైన భార్యకు కన్సార్షియం నష్టం (44,000), ముగ్గురు పిల్లలకు నష్టం (1,32,000), అంత్యక్రియల ఖర్చులు (16,500), మరియు ఆస్తి నష్టానికి (రూ.16,500), అనుగుణంగా రూ.44,000/-, రూ.1,32,000/-, రూ.16,500/- మరియు రూ.16,500/- చెల్లించాలి.

16. మొత్తంగా, అప్పీలుదారులు / దావాదారులు మొత్తం పరిహారాన్ని ఈ క్రింది విధంగా పొందడానికి అర్హులు:

| నెం | శీర్షిక | ట్రిబ్యునల్ వెలువరించిన తీర్పు. | కోర్టు వెలువరించిన తీర్పు |
|---|---|---|---|
| 1. | ఆదాయ నష్టం.. | 3,07,200 | 7,37,100 |
| 2. | భార్యకు కన్సార్టియం | 10,000 | 44,000 |

| | | | |
|---|---|---|---|
| 3. | ముగ్గురు పిల్లలకు కన్సార్టియం | 10,000 | 1,32,000 |
| 4. | ఆస్తి నష్టం.. | 10,000 | 16,500 |
| 5. | అంత్యక్రియల ఖర్చులు | 2,000 | 16,500 |
| 6. | నొప్పి మరియు బాధ మరియు వైద్య ఖర్చులు | 5,800 | 20,000 |
| మొత్తం | | 3,45,000 | 9,66,100 |

17. అందువల్ల, ఈ ఎంఎసిఎంఎ, ఒ.పి.నెం.131/2004లో 25-01-2007న ఇచ్చిన ఆదేశాన్ని రద్దుచేస్తు, అప్పీల్ దారు – దావా దారుకు రూ.9,66,100/- ల నష్టపరిహారాన్ని దరఖాస్తు తేదీ నుండి వసూలు అయ్యే వరకు 7.5% వడ్డీతో మంజూరు చేస్తూ, O.P.No.131 of 2004లోని ప్రతివాది1 మరియు 2 లు, ఈ ఆదేశం యొక్క కాపీని స్వీకరించిన తేదీ నుండి ఆరు వారాల వ్యవధిలో చెల్లించాలని అనుమతించబడింది. దావాదారులు లోటు కోర్టు రుసుము చెల్లించాలి లేదా ప్రతివాది నెం.1 మరియు 2 లు ఆ మొత్తాన్ని జమ చేసిన తరువాత దావాదారులకు ఇచ్చిన మొత్తం నుండి కోర్టు రుసుము ప్రయోజనం కోసం అవసరమైన మొత్తాన్ని ట్రిబ్యునల్ మినహాయించవచ్చు. అటువంటి డిపాజిట్ పై, అప్పీలుదారులు / దావాదారులు ఎటువంటి భద్రతను అందించకుండా మొత్తం మొత్తాన్ని ఉపసంహరించుకోవడానికి అనుమతించబడ్డారు. ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తరువు ఉండదు.

దీనికి కొనసాగింపుగా, పెండింగ్ లో ఉన్న ఇతర దరఖాస్తులు ఏవైనా ఉంటే ముగించబడ్డాయి.

★★★